లంబాడాల ఐక్య వేదిక గ్రేటర్ ప్రధాన కార్యదర్శిగా శ్రీనునాయక్


శ్రీనునాయక్

బంజారాహిల్స్, సెప్టెంబర్ 18(ఆంధ్రజ్యోతి): లంబాడాల ఐక్య వేదిక గ్రేటర్ ప్రధాన కార్యదర్శిగా ఖైరతాబాద్ నియోజకవర్గం దుర్గాభవానీనగర్‌కు చెందిన వి.శ్రీనునాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్‌జాదవ్ ఆయనకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనునాయక్ మాట్లాడుతూ.. లంబాడాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. నగరంలో ఉన్న గిరిజనులను ఏకతాటిపైకి తీసుకొచ్చి ఐక్యతతో ముందుకెళ్తామన్నారు.

ఆలయ హుండీ కానుకల లెక్కింపు



సనత్‌నగర్‌లోని హనుమాన్ ఆలయ ప్రాంగణంలో బుధవారం హుండీ లెక్కింపు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ఇన్‌స్పెక్షన్ అధికారి శ్రీదేవి, కార్యనిర్వహణాధికారి ఇ.శ్రీనివాసరాజు పర్యవేక్షించారు. ప్రధాన అర్చకులు పరశురాం, రవీంద్రాచార్యులు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

- సనత్‌నగర్, (ఆంధ్రజ్యోతి)


ఎన్‌సీసీ కేడేట్లను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రాజేంద్రకుమార్

విద్యార్థినులకు అభినందన

పంజాగుట్ట, సెప్టెంబర్ 18 (ఆంధ్రజ్యోతి): న్యూఢిల్లీలో ఇటీవల జరిగిన ఆల్ ఇండియా తల్ సైనిక్ శిబిరంలో ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ నేపథ్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రాజేంద్రకుమార్ , అధ్యాపకులు వారిని అభినందించి సత్కరించారు. మ్యాప్ రీడింగ్, ఫీల్డ్ క్రాఫ్ట్, బ్యాటిల్ క్రాఫ్ట్ విభాగాలలో వారు ప్రతిభ చూపినట్లు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవీందర్‌రెడ్డి, విజయలక్ష్మి, ఎన్‌సీసీ అధికారి కెప్టెన్ ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ స్థలాన్ని జలమండలికి కేటాయించడంపై అభ్యంతరం

బంజారాహిల్స్, సెప్టెంబర్ 18(ఆంధ్రజ్యోతి): యధాతథస్థితిని కొనసాగించాలని ఆదేశిస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ రెవెన్యూ అధికారులు తమ సొసైటీ స్థలాన్ని జలమండలికి కేటాయించడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు శ్రీరాధికా కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కమిటీ సభ్యుడు రవికాంత్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. బంజారాహిల్స్ రోడ్ నెం.10లోని తట్టికాన వాటర్ సెక్షన్ పక్కన తాము 1982లో 10 ఎకరాల పట్టా స్థలాన్ని కొనుగోలు చేశామని, పత్రాలు సైతం ఉన్నాయన్నారు. అయితే రెవెన్యూ అధికారులు తమ స్థలాన్ని జలమండలికి కేటాయించడంతో ప్రహరీ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇది కోర్టు ధిక్కరణ కిందికి వస్తుందని, తక్షణమే నిర్మాణం ఆపాలని డిమాండ్ చేశారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసి కలెక్టర్ దృష్టికి సైతం తీసుకెళ్లామని.. బుధవారం షేక్‌పేట తహసీల్దార్‌కు సంబంధిత పత్రాలను అందజేసినట్లు తెలిపారు.

క్రీడలతో సమైక్యత పెంపొందుతుంది: తలసాని

సికింద్రాబాద్, సెప్టెంబర్ 18(ఆంధ్రజ్యోతి): క్రీడలు సమైక్యతకు స్ఫూర్తిగా నిలుస్తాయని మాజీ మంత్రి, సనత్‌నగర్ శాసనసభ్యుడు తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా బెంగాలీ హ్యాండ్ మేడ్ జ్యువెలరీ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జింఖానా మైదానంలో బుధవారం ఏడో ఫుట్‌బాల్ టోర్నీ నిర్వహించారు. పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరైన తలసాని క్రీడాకారులను పరి చయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న వారంతా క్రీడా పోటీల సందర్భంగా ఒకచోట కలుసుకోవడం సంతోష దాయకమన్నారు. ఫుట్‌బాల్ టోర్నీలో గెలుపొందిన వారికి ఆయన బహుమతి ప్రదానం చేశారు. మాజీ కార్పొరేటర్ కోఠికె కిరణ్మయి, బీఆర్ఎస్ రాంగోపాల్‌పేట డివిజన్ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కోఠికె కిశోర్, శ్రీహరి, అసోసి యేషన్ అధ్యక్షుడు సుమీర్ ఆల్‌దార్, పబ్బా ప్రకాష్, కాబూల్ హుస్సేన్, అబూతా హెర్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

బ్యాక్ డోర్ ఉద్యోగాల పేరుతో మోసం

● రూ. 3.66 లక్షలు కొల్లగొట్టిన సైబర్ క్రిమినల్స్

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 18 (ఆంధ్రజ్యోతి): బ్యాక్ డోర్ ఐటీ ఉద్యోగాల పేరుతో నిరుద్యోగిని మోసం చేసిన సైబర్ క్రిమినల్స్ నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్ జారీ చేసి రూ. 3.66 లక్షలు కొల్లగొట్టారు. బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన 29 ఏళ్ల నిరుద్యోగికి ఓ గుర్తుతెలియని వ్యక్తి నుంచి ఫోన్ వచ్చింది. ఒక కంపెనీకి చెందిన వ్యక్తుల్లా ఇద్దరు వ్యక్తులు మాట్లాడారు. మీకు ఎంఎన్‌సీ కంపెనీలో బ్యాక్‌డోర్ ద్వారా మంచి ఉద్యోగం ఉందని చెప్పి అందుకు సంబంధించిన ఇంటర్వ్యూను ఆన్‌లైన్‌లో నిర్వహించారు. ఆ తర్వాత కొంతమొత్తంలో ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలని చెప్పారు. దాంతో బాధితుడు రెండు, మూడు విడతల్లో రూ. 47 వేలు వారు సూచించిన ఖాతాలో జమ చేశాడు. అనంతరం జాబ్ ఆఫర్ లెటర్‌ను పంపించి మిగిలిన మొత్తం బ్యాలెన్స్‌గా రూ. 3.19 లక్షలు చెల్లించాలని అప్పుడే ఉద్యోగంలో చేరాల్సి ఉంటుందని సూచించారు. దాంతో ఉద్యోగం వచ్చిందన్న సంతోషంలో బాధితుడు ఆ మిగిలిన మొత్తాన్ని వారు సూచించిన ఖాతాలో జమ చేశాడు. డబ్బులు చేతికి అందిన వెంటనే ముందుగా పంపిన జాబ్ ఆఫర్ లెటర్‌ను రద్దు చేసిన కేటుగాళ్లు దాని స్థానంలో నకిలీ అపాయింట్‌మెంట్ లేఖను పంపారు. ఇదేంటని బాధితుడు ప్రశ్నించేలోపు క్రిమినల్స్ అన్ని కాంటాక్ట్‌లను కట్ చేశారు. స్పందించడం మానేశారు. మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు టెక్నికల్ ఎవిడెన్స్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.

బెదిరిస్తున్నారు.. న్యాయం చేయండి

● ప్రభుత్వానికి కానాజిగూడ గ్రీన్ ఫీల్డ్స్ కాలనీ వాసుల విజ్ఞప్తి ● తమ ప్లాట్లను ఆక్రమణలకు యత్నిస్తున్నారని ఆవేదన


మీడియాతో మాట్లాడుతున్న బాధితులు

పంజాగుట్ట, సెప్టెంబర్ 18 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తులు తమ ప్లాట్ల ను ఖాళీ చేయాలని బెదిరిస్తున్నారని గ్రీన్ ఫీల్డ్స్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ఆందోళన వ్యక్తంచేశారు. 35ఏళ్ల క్రితం అల్వాల్ కానాజీగూడలో తాము ప్లాట్లను కొనుగోలు చేశామని.. అందులో కొన్ని ప్లాట్లలో ఇళ్లు కట్టుకుని నివాసం ఉంటుంటుండగా, మరికొన్ని ప్లాట్లు వివాదంలో చిక్కుకోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూమికి రెవెన్యూ అధికారులు పట్టా పాస్ పుస్తకాలు ఎలా ఇస్తారని వారు ప్రశ్నించారు. ధరణి వచ్చిన తర్వాత ప్లాట్లను కాపాడుకోవడానికి నానాపాట్లు పడుతున్నామని, ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అసోసియేషన్ కన్వీనర్ జీవీవీఎస్ మూర్తి, ప్లాట్ల యజమానులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రకాష్, గురవారెడ్డి, నాగేశ్వరరావు, మోహన్‌రావు మాట్లాడారు. కానాజిగూడలో సర్వే నెంబర్ 373, 375, 376, 378, 379, 381, 386లలో ఉన్న 62.17 ఎకరాల భూమిని సయ్యద్ అక్బర్ నిజాముద్దీన్ హుస్సేన్ అనే వ్యక్తి 1985-1992 మధ్య 260 గజాల చొప్పున ప్లాట్లు చేసి విక్రయించగా ప్రైవేట్, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసిన ఉద్యోగులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. 800 వరకు ప్లాట్లు ఉండగా అందులో 250 ప్లాట్లలో ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటుండగా, మిగతా ప్లాట్లు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు. అయితే వాటిల్లో కొన్ని ప్లాట్లు వివాదంలో చిక్కుకున్నాయన్నారు.

ధరణి పేరుతో ఆక్రమణలకు యత్నం

ఆ ప్లాట్లపై న్యాయస్థానంలో స్టేటస్ కో ఆర్డర్ ఉందని, ధరణి పేరుతో కొంతమంది ప్లాట్లను ఆక్రమించుకోవాలని చూస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నెంబర్ 385కు చెందిన భూమి యజమానులు రెవెన్యూ అధికారుల సహాయంతో తమ వెంచర్‌లోని ప్లాట్లకు పాస్ పుస్తకాలు తెచ్చుకున్నారని ఆరోపించారు. భూమితో సంబంధం లేని గుర్తుతెలియని వ్యక్తులు సృష్టించిన వ్యాజ్యాల కారణంగా ఇబ్బందులు పడుతున్నామని వారు వెల్లడించారు. సుమారు ఐదు ఎకరాలలో ఉన్న 50 ప్లాట్లు ప్రభుత్వ భూమి అని అధికారులు చెప్పడంతో తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించామని, ఆ ప్లాట్లను జీవో 166 ప్రకారం క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్నామని చెప్పారు. పక్కనే ఉన్న భూ యజమాని వివిధ విభాగాలకు చెందిన అధికారులతో కుమ్మక్కై తమకు చెందిన 50 ప్లాట్లను కబ్జా చేసి వాటి చుట్టూ ప్రహరీ నిర్మిస్తున్నారని.. వాటిని ఒక బిల్డర్‌కు అభివృద్ధి కోసం ఇవ్వగా అతని తరుపు వ్యక్తులు వచ్చి రూ.10 లక్షల చొప్పున తమకు ప్లాట్లను విక్రయించాలని బెదిరిస్తున్నట్లు తెలిపారు. తమ ప్లాట్లను జీవో 166 కింద రెగ్యులరైజ్ చేయాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

సీఎం రేవంత్ పారదర్శక పాలన అందిస్తున్నారు

● మాజీ సమాచార హక్కు చట్టం కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు


సీఎం రేవంత్‌ను కలిసిన ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, వెంకటేశ్వర్లు

బంజారాహిల్స్, సెప్టెంబర్ 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పారదర్శక పాలన అందించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేయడం అభినందనీయమని ఉమ్మడి రాష్ట్ర మాజీ ప్రధాన సమాచార హక్కు చట్టం కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. సచివాలయంలో బుధవారం భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీ పథకాలు అమలు చేయడం రేవంత్ పట్టుదలకు నిదర్శనమన్నారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కుంటలను ఆక్రమించి గత ప్రభుత్వంలో అక్రమ కట్టడాలు నెలకొల్పారని, వాటిని కూల్చేందుకు హైడ్రాను ఏర్పాటు చేసి పార్టీలకతీతంగా ఆక్రమణలను తొలగించడం అభినందనీయమన్నారు. టీజీపీఎస్సీలో భారీ ప్రక్షాళన చేసి ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం, ఉద్యోగ కేలండర్ ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేనంతగా ఏసీబీ అధికారులు దాడులు చేయడం, అవినీతికి పాల్పడిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవడం శుభపరిణామమన్నారు. అన్ని స్థాయిల్లో సమర్థత గల ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను నియమించి ప్రజలకు సమర్థవంతమైన పాలన అందిస్తున్నారని కొనియాడారు.

టపాసులు నిల్వ ఉంచిన ఇంట్లో భారీ పేలుడు

● ఇద్దరికి తీవ్ర గాయాలు, మరో నలుగురికి స్వల్ప గాయాలు ● ఇంటి పైకప్పు ధ్వంసం


పేలుడుకు ధ్వంసమైన ఇంటి పైకప్పు రేకులు


చెల్లాచెదురుగా ఇంట్లో సామాన్లు

మదీన, సెప్టెంబర్ 18 (ఆంధ్రజ్యోతి): ఓ ఇంట్లో అక్రమంగా తయారు చేస్తున్న టపాసులు పేలి ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, మరో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. టపాసులు నిల్వ ఉంచిన ఇంటి పైకప్పు రేకులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ సంఘటన బహదూర్‌పురా పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం సాయంత్రం జరిగింది. ఒక్కసారిగా భారీ పేలుళ్ల శబ్దం రావడంతో చుట్టుపక్కల వారు భయాందోళనకు గురయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కిషన్‌బాగ్ కాశీబుగ్గ ఆలయం సమీపంలో మహ్మద్ వసీం(29) కుటుంబం నివసిస్తుంది. ఆరునెలల క్రితం ఈ ఇంటిని కొనుగోలు చేసి టపాసులు తయారు చేస్తున్నట్లు తెలిసింది. త్వరలో దీపావళి రానుండడంతో టపాసులు తయారు చేసి నిల్వ ఉంచారు. తయారీలో ఉపయోగించే పౌడర్, గులక రాళ్లు, సిల్వర్ పేపర్ నిల్వ ఉంచారు. బుధవారం సాయంత్రం 5 గంటల సమయంలో టపాసులు ఒక్కసారిగా పేలి భారీ శబ్దం వచ్చింది. ఈ పేలుడుకు వారుంటున్న ఇంటి పైకప్పు రేకులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. శబ్దానికి పక్కింటి కిటికీ అద్దాలు కూడా ధ్వంసమయ్యాయి. పేలుడు జరిగినప్పుడు ఇంట్లో ఉన్న మహ్మద్ వసీం తల్లి షాకీరాబేగం(55), చెల్లి సమీనాబేగం(27)కు మంటలంటుకుని తీవ్రంగా గాయపడ్డారు. మహ్మద్ వసీంతోపాటు తండ్రి హఫీజ్, సమీనాబేగం పిల్లలిద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారమందుకున్న బహదూర్‌పురా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. తీవ్రంగా గాయపడ్డ తల్లీకూతుళ్లు షాకీరాబేగం, సమీనాబేగం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. జనావాసాల మధ్య అనుమతి లేకుండా టపాసులు తయారు చేస్తుండడంపై స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

అత్యాచారయత్నం కేసులో నిందితుడికి ఏడేళ్ల జైలు

మల్కాజిగిరి, సెప్టెంబర్ 18 (ఆంధ్రజ్యోతి): తాగిన మైకంలో వావి వరుసలు మరిచి కన్న కుమార్తెపైనే అత్యాచారానికి యత్నించిన కేసులో ఓ తండ్రికి మల్కాజిగిరి ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ జడ్జి ఏడేళ్ల జైలు శిక్ష, రూ. 5 వేల జరిమానా విధించారు. మల్కాజిగిరి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. మల్కాజిగిరి ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి 2019 ఏప్రిల్ 11న తాగి ఇంటికి వెళ్లాడు. ఆ సమయంలో భార్య ఇంట్లో లేదు. తాగిన మైకంలో పదో తరగతి చదువుతున్న తన కుమార్తెపై అత్యాచారం చేయబోయాడు. బాలిక తప్పించుకొని బయటకు పరుగుతీసి తల్లి పనిచేస్తున్న ఇంటికి వెళ్లి ఆమెకు విషయం చెప్పి పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తు ప్రారంభించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. బుధవారం కేసును విచారించిన న్యాయమూర్తి నిందితుడికి ఏడేళ్ల కారాగార శిక్ష, రూ. 5 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

నార్సింగ్, సెప్టెంబర్ 18 (ఆంధ్రజ్యోతి): గండిపేట జలాశయంలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. నార్సింగ్ ఎస్‌ఐ మురళీ తెలిపిన వివరాల ప్రకారం.. నెలిమిఫామ్‌హౌస్‌కు సమీపంలోని గండిపేట చెరువులో గుర్తు తెలియని మహిళ అనుమానాస్పద స్థితిలో స్థానికులకు కనిపించడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని మృతదేహాన్ని చెరువు నుంచి బయటకు తీశారు. మృతిచెందిన మహిళకు దాదాపు 30 సంవత్సరాలు ఉంటాయని, మెరూన్ కలర్ టాప్, క్రీం కలర్ లెగ్గిన్ ధరించిందని ఎస్‌ఐ తెలిపారు. మెడలో నల్లని దారంతో కూడిన తాయత్తు ఉందని, గుర్తు పట్టేందుకు వీలు లేకుండా ముఖం ఛిద్రమైందని తెలిపారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించామని, మృతురాలికి సంబంధించిన వారు 87125 68341లో సంప్రదించాలని ఎస్‌ఐ సూచించారు.

అనుమానాస్పదస్థితిలో
స్పా సెంటర్‌లో యువతి ఆత్మహత్య

పేట్‌బషీరాబాద్, సెప్టెంబర్ 18 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పదస్థితిలో స్పా సెంటర్‌లో బ్యూటీషియన్‌గా పని చేస్తున్న ఓ యువతి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పేట్‌బషీరా బాద్ సీఐ విజయ్‌వర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. వెస్ట్ బెంగాల్‌కి చెందిన శాంతిదాస్ మహంతి అలియాస్ సమీరా (22) జూన్ నెలలో జీడిమెట్ల పైప్‌లైన్ రోడ్డులోని శ్రీస్మార్ట్ లుక్స్ బ్యూటీ స్పా సెంటర్‌లోని పని కోసం చేరింది. నెల రోజుల క్రితం తన సొంత ఊరికి వెళ్లి వస్తానని నిర్వాహకులకు చెప్పి వెళ్లి పోయింది. మళ్లీ తిరిగి ఈనెల 14న వచ్చింది. ఆర్థికంగా ఇబ్బందులున్నాయని, తనను మళ్లీ పనిలో పెట్టుకోవాలని స్పా నిర్వాహకులు పార్వతిగీతను వేడుకుంది. దీంతో సమీరాను తిరిగి పనిలో పెట్టుకున్నారు. రూమ్ దొరికే వరకు స్పా సెంటర్‌లోనే ఉంటానని సమీరా చెప్పడంతో పార్వతిగీత ఒప్పుకుంది. అప్పటికే స్పా సెంటర్‌లో పని చేస్తున్న గాయత్రి, సమీరా ఇద్దరూ స్పా సెంటర్‌లోనే రాత్రి పడుకునే వారు. అయితే మంగళవారం గాయత్రి వినాయక చవితి సందర్భంగా చుట్టాలు ఇంటికి వెళ్లి, బుధవారం స్పా సెంటర్‌కు వచ్చిన గాయత్రి గ్రిల్స్ తాళం తీయమని సమీరాను పిలువగా సమాధానం రాకపోవడంతో యజమానికి ఫోన్ చేసి చెప్పింది. వెంటనే స్పా సెంటర్‌కు వచ్చిన పార్వతిగీత తన దగ్గర ఉన్నతాళంతో గ్రిల్స్‌ను ఓపెన్ చేసి చూడగా ఫ్యాన్‌కు ఉరేసుకుని సమీరా కనిపించింది. వెంటనే 100 డయల్‌కు సమాచారం ఇవ్వడంతో పేట్‌బషీరాబాద్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. తనతో ఆర్థిక ఇబ్బందులతోనే సమీరా ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చని స్పా సెంటర్ యజమాని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. సమీరా వద్ద ఉన్న సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు.

మద్యం మత్తులో పరస్పర దాడి

రాయదుర్గం: కొండాపూర్ గ్రామంలో పక్కపక్క గల్లీలో రెండు వినాయక మండపాల నిర్వాహకుల మధ్య మంగళవారం రాత్రి గొడవ జరిగింది. దీంతో ఒకరిపై ఒకరు కత్తులు, కర్రలతో దాడి చేసుకున్నారు. సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దాడిలో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. అ నంతరం కేసు నమోదు చేసుకున్నారు. కొండాపూర్‌లో జై గణేశ్ యూత్ అసోసియేషన్, మరో వినాయక మండపం నిర్వాహకులు పోటీపోటీగా మండపాలను ఏర్పాటు చేశారు. అయితే మంగళవారం రాత్రి మండపాల వద్ద ఇరువర్గాలు పోటాపోటీగా కార్యక్రమాలు నిర్వహించారు. బంజారాహిల్స్‌కు చెం దిన చందు పైల్వాన్ సందీప్‌వర్గం, మరో వర్గమైన నీలం కిరణ్‌ముదిరాజ్, సోను వర్గాలు దాడి చేసుకున్నారు. దీంతో గచ్చిబౌలి పోలీసులు చందు పైల్వాన్, సందీప్ వర్గం, కిరణ్‌ముదిరాజ్, సోను వర్గాలపై కేసు నమోదు చేశారు.


ఎక్స్‌పోను ప్రారంభించిన అనంతరం ఉత్పత్తులను పరిశీలిస్తున్న డా.ప్రీతిరెడ్డి

'లైవ్ హ్యాండ్లూమ్ సిల్క్ ఎక్స్‌పో' ప్రారంభం

బంజారాహిల్స్, సెప్టెంబర్ 18 (ఆంధ్రజ్యోతి): మహిళలను ఆకట్టుకునే హ్యాండ్లూమ్ ఉత్పత్తులతో శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఏర్పాటు చేసిన లైవ్ హ్యాండ్లూమ్ సిల్క్ ఎక్స్‌పోను బుధవారం మల్లారెడ్డి విశ్వ విద్యాపీఠ్ వైస్ చైర్మన్ డాక్టర్ సీహెచ్ ప్రీతిరెడ్డి ప్రారంభించారు. ఆసియా పసిఫిక్ షో కోచ్, సోషలిస్ట్ సుధాజైన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రీతిరెడ్డి మాట్లాడుతూ.. హ్యాండ్లూమ్ ఉత్పత్తులను ప్రతి ఒక్కరూ ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు. లైవ్ హ్యాండ్లూమ్ సిల్క్ ఎక్స్‌పో వ్యవస్థాపకురాలు శైలజా యమునాసామి మాట్లాడుతూ.. బెంగాల్, గుజరాత్, మధ్యప్రదేశ్, చందేరి, ఒడిశా, తెలంగాణ సహా దేశవ్యాప్తంగా 60 మంది ఎగ్జిబిటర్లు తమ చేనేత ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారన్నారు. చీరలు, నగలు, డ్రెస్ మెటీరియల్స్, బెడ్‌షీట్స్, బెనారసీ చీరలు, చందేరీ, ఇక్కత్ చీరలు, కాంటా వర్క్ చీరలు, గుజరాతీ వర్క్ చీరలను నేరుగా నేతన్నల నుంచి కొనుగోలు చేసి వినియోగదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శన సెప్టెంబర్ 26 వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.


ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసిన నగర టీడీపీ నేత బాలాజీ గోస్వామి

- బంజారాహిల్స్ సెప్టెంబర్ 18 (ఆంధ్రజ్యోతి)

'ఫాలూన్ దఫా' సాధనతో ఆరోగ్యానికి మేలు

పంజాగుట్ట, సెప్టెంబర్ 18 (ఆంధ్రజ్యోతి): సత్యం, దయ, సహనం అనే మూడు అంశాల ఆధారంగా ఒక మనిషి తన జీవితాన్ని ఎలా సంస్కరించుకోవచ్చో తెలిపే ఆధ్యాత్మిక సాధన 'ఫాలూన్ దఫా' అని ఫాలూన్ దఫా అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధి పి.సుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 1991లో లీ హోంగ్‌జీ అనే వ్యక్తి చైనాలో దీనిని ప్రారంభించగా, క్రమేణా ఈ సాధన చేసే వారి సంఖ్య పెరిగిందన్నారు. దీంతో కొందరి వ్యాపారాలు దెబ్బతింటున్నాయనే కారణంతో ఫాలూన్ దఫాపై ఆంక్షలు విధించి నిషేధించినట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా 114 దేశాలలో ఈ సాధన చేస్తున్నారని, అనేక ఆరోగ్య సమస్యలకు ఫాలూన్ దఫా పరిష్కారం చూపిస్తుందని ఆయన పేర్కొన్నారు. జువాన్ ఫాలూన్ అనే పుస్తకాన్ని 60 దేశాలలో వారి భాషలలో తర్జుమా చేశారన్నారు. వాలంటీర్ ప్రేమ్‌నివాస్ పాల్గొన్నారు.


ట్రెయిన్ మేనేజర్ల సమావేశంలో పాల్గొన్న యూనియన్ నేతలు

ట్రెయిన్ మేనేజర్ల సమస్యలను పరిష్కరిస్తాం

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ట్రెయిన్ మేనేజర్ల సమస్యల్ని పరిష్కరించేందుకు మజ్దూర్ యూనియన్ సిద్ధంగా ఉందని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. బుధవారం సికింద్రాబాద్‌లోని మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన ట్రెయిన్ మేనేజర్ల సెమినార్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైల్వే రంగంలో పనిచేస్తున్న ట్రెయిన్ మేనేజర్ల సమస్యల్ని పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. సెమినార్‌లో 100 మంది ట్రెయిన్ మేనేజర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో చరణ్ నాయక్ తరుణ్ కుమార్, అరుణ్ సింగ్, సులేమాన్, బెల్లి కుమార్ యాదవ్‌లు పాల్గొన్నారు.

భూలక్ష్మమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు


అన్నప్రసాద వితరణలో పాల్గొన్న నరసింహన్ తదితరులు

తిరుమలగిరి సెప్టెంబర్ 18 (ఆంధ్రజ్యోతి): బొల్లారం డౌటన్ బజార్ లోని భూలక్ష్మమ్మ ఆలయంలో పౌర్ణమి సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కె.నరసింహన్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అరవింద్ ల ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు చేశారు. మహిళలు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. వీ బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టిన రోజే.. మృత్యుఒడికి

- అనారోగ్యంతో బీజేపీ నాయకుడు అశోక్ మృతి
- ఫోన్ చేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన గవర్నర్ దత్తాత్రేయ


అశోక్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 18(ఆంధ్రజ్యోతి): పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాల్సిన రోజే ఆ నాయకుడు మృతి చెందడం అటు రాజకీయ వర్గాలను, ఇటు సామాన్య ప్రజానీకాన్ని ఆవేదనకు గురి చేసింది. సికింద్రాబాద్ ఆదయ్య నగర్‌కు చెందిన అశోక్ (58) మూడు దశాబ్దాలుగా బీజేపీకి సేవలందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన మోండా మార్కెట్ డివిజన్ అధ్యక్షుడిగా ఉన్నారు. అశోక్ గత కొద్ది రోజులుగా లివర్ తదితర ఆరోగ్య సంబంధిత సమస్యలతో బాధపడుతూ వైద్యం చేయించుకుంటున్నారు. కాగా బుధవారం అశోక్ ఆరోగ్యం మరింత క్షీణించడంతో సికింద్రాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో కన్ను మూశారు. అశోక్ మరణ వార్త తెలియడంతో మోండా మార్కెట్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్‌తోపాటు బీజేపీతో పాటు అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. కాగా పుట్టిన రోజే తన తండ్రి మృతి చెందారంటూ అశోక్ కుమారుడు వినయ్ చెబుతుండటంతో పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా ఉండగా హరియాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు. బుధవారం రాత్రి వినయ్‌కు ఫోన్ చేసి అశోక్ మృతికి సానుభూతి తెలిపారు.


ఎన్‌సీసీ కేడేట్లను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రాజేంద్రకుమార్

విద్యార్థినులకు అభినందన

పంజాగుట్ట, సెప్టెంబర్ 18 (ఆంధ్రజ్యోతి): న్యూఢిల్లీలో ఇటీవల జరిగిన ఆల్ ఇండియా తల్ సైనిక్ శిబిరంలో ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ నేపథ్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రాజేంద్రకుమార్ , అధ్యాపకులు వారిని అభినందించి సత్కరించారు. మ్యాప్ రీడింగ్, ఫీల్డ్ క్రాఫ్ట్, బ్యాటిల్ క్రాఫ్ట్ విభాగాలలో వారు ప్రతిభ చూపినట్లు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవీందర్‌రెడ్డి, విజయలక్ష్మి, ఎన్‌సీసీ అధికారి కెప్టెన్ ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ స్థలాన్ని జలమండలికి కేటాయించడంపై అభ్యంతరం

బంజారాహిల్స్, సెప్టెంబర్ 18(ఆంధ్రజ్యోతి): యధాతథస్థితిని కొనసాగించాలని ఆదేశిస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ రెవెన్యూ అధికారులు తమ సొసైటీ స్థలాన్ని జలమండలికి కేటాయించడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు శ్రీరాధికా కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కమిటీ సభ్యుడు రవికాంత్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. బంజారాహిల్స్ రోడ్ నెం.10లోని తట్టికాన వాటర్ సెక్షన్ పక్కన తాము 1982లో 10 ఎకరాల పట్టా స్థలాన్ని కొనుగోలు చేశామని, పత్రాలు సైతం ఉన్నాయన్నారు. అయితే రెవెన్యూ అధికారులు తమ స్థలాన్ని జలమండలికి కేటాయించడంతో ప్రహరీ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇది కోర్టు ధిక్కరణ కిందికి వస్తుందని, తక్షణమే నిర్మాణం ఆపాలని డిమాండ్ చేశారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసి కలెక్టర్ దృష్టికి సైతం తీసుకెళ్లామని.. బుధవారం షేక్‌పేట తహసీల్దార్‌కు సంబంధిత పత్రాలను అందజేసినట్లు తెలిపారు.

జైపూర్-కర్నూల్ ఎక్స్‌ప్రెస్ రైలులో చోరీ

బర్కత్‌పుర, సెప్టెంబర్ 18 (ఆంధ్రజ్యోతి): రైలులో ప్రయాణికురాలి బంగారు నగలను దొంగలు చోరీ చేశారు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. బేగంబజార్‌లో నివసిస్తున్న మమత జైపూర్ - కర్నూలు ఎక్స్‌ప్రెస్ రైలులో నగరానికి వస్తోంది. మహారాష్ట్ర ధర్మాబాద్ వద్ద కిటికీ పక్కన నిద్రిస్తుండగా ఆమె మెడలోని 35 గ్రాముల బంగారం మంగళసూత్రాన్ని దొంగలు లాక్కొని పారిపోయారు. బాధితురాలు బుధవారం కాచిగూడ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం నాందేడ్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేసినట్లు సీఐ తెలిపారు.

'ఫాలూన్ దఫా' సాధనతో ఆరోగ్యానికి మేలు

పంజాగుట్ట, సెప్టెంబర్ 18 (ఆంధ్రజ్యోతి): సత్యం, దయ, సహనం అనే మూడు అంశాల ఆధారంగా ఒక మనిషి తన జీవితాన్ని ఎలా సంస్కరించుకోవచ్చో తెలిపే ఆధ్యాత్మిక సాధన 'ఫాలూన్ దఫా' అని ఫాలూన్ దఫా అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధి పి.సుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 1991లో లీ హోంగ్‌జీ అనే వ్యక్తి చైనాలో దీనిని ప్రారంభించగా, క్రమేణా ఈ సాధన చేసే వారి సంఖ్య పెరిగిందన్నారు. దీంతో కొందరి వ్యాపారాలు దెబ్బతింటున్నాయనే కారణంతో ఫాలూన్ దఫాపై ఆంక్షలు విధించి నిషేధించినట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా 114 దేశాలలో ఈ సాధన చేస్తున్నారని, అనేక ఆరోగ్య సమస్యలకు ఫాలూన్ దఫా పరిష్కారం చూపిస్తుందని ఆయన పేర్కొన్నారు. జువాన్ ఫాలూన్ అనే పుస్తకాన్ని 60 దేశాలలో వారి భాషలలో తర్జుమా చేశారన్నారు. వాలంటీర్ ప్రేమ్‌నివాస్ పాల్గొన్నారు.



వారాసిగూడ, సీతాఫల్‌మండిలో నిమజ్జనానికి తరలివెళ్లుతున్న వినాయకులు

గంగ ఒడికి చేరిన గణనాథులు

- తెల్లవారుజాము వరకు కొనసాగిన ఊరేగింపు
- ఉదయం నిమజ్జనం పూర్తి



బుధవారం మధ్యాహ్నం పీవీ మార్గ్‌లో కారు, విమానంపై నిమజ్జనానికి వెళ్తున్న గణపయ్య (రాంగోపాల్‌పేట్ - ఆంధ్రజ్యోతి)

బౌద్ధనగర్, సెప్టెంబర్ 18 (ఆంధ్రజ్యోతి): చిలకలగూడ, వారాసిగూడ పోలీస్‌స్టేషన్ల పరిధిలో నెలకొల్పిన గణనాథులు బుధవారం తెల్లవారుజాము వరకు నిమజ్జనానికి తరలివెళ్లారు. మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో స్వల్ప సంఖ్యలో విగ్రహాలను తరలించగా, రాత్రి ఒంటిగంట తర్వాత భారీ విగ్రహాలు రోడ్డు పైకి వచ్చాయి. తెల్లవారుజాము వరకు నిమజ్జన ఊరేగింపు కొనసాగింది. బుధవారం ఉదయం 7 గంటల సమయానికి వినాయక విగ్రహాలు నిమజ్జానికి వెళ్లాయి. మండపాల నిర్వాహకులు, యువతి, యువకులు గణనాథుల ముందు నృత్యాలు చేస్తూ ట్యాంక్‌బండ్‌కు తరలించారు. నిమజ్జనానికి వెళ్లే విగ్రహాలకు పలువురు స్వాగత స్టేజీల వద్ద ఘన స్వాగతం పలికారు. భక్తులకు పలు ప్రాంతాల్లో ప్రసాదాలను పంపిణీ చేశారు. వారాసిగూడ బ్రాహ్మణబస్తీలో విజయగణపతి ఆలయం వద్ద కాలనీవాసులు రవి, అజయ్ తదితరులు చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ అనుదీప్, మాజీ కార్పొరేటర్ స్వరూపగౌడ్‌ను ఘనంగా సత్కరించారు. చిలకలగూడ డివిజన్ ఏసీపీ జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్లు అనుదీప్(చిలకలగూడ), సైదులు(వారాసిగూడ) డీఐ రమేష్‌గౌడ్ తదితరులు నిమజ్జన బందోబస్తును పర్యవేక్షించారు.


సీతాఫల్‌మండిలో నృత్యం చేస్తున్న యువతులు

మ్యాన్‌హోళ్ల లీకేజీలతో రోడ్లు బురదమయం

- అడ్డగుట్టలో పొంగిపొర్లుతున్న మురుగునీరు, తాగునీరు
- రాకపోకలకు అవస్థలు పడుతున్న జనం


అడ్డగుట్టలో పొంగిపొర్లుతున్న మురుగునీరు


మ్యాన్‌హోల్ నుంచి లీకవుతున్న తాగునీరు

అడ్డగుట్ట, సెప్టెంబర్ 18 (ఆంధ్రజ్యోతి): ఒకపక్క తాగునీరు, మరోపక్క డ్రైనేజీ నీరు రోడ్లపై ఏరులై పారుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మ్యాన్‌హోళ్ల లీకేజీ కారణంగా నల్లా నీరు, మురుగునీరు రోడ్లపై పారుతుంటే రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతోందని, లీకేజీలకు అడ్డుకట్ట వేయాలని అధికారులకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. అడ్డగుట్ట డివిజన్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సమీపంలో రేషన్ దుకాణం ఎదురుగా అపార్ట్‌మెంట్ వెనుక వైపు రోజు విడిచి రోజు సరఫరా అవుతున్న తాగునీరు ధ్వంసమైన మ్యాన్‌హోల్ నుంచి లీకేజీ అవుతూ రోడ్డుపై పారుతోంది. అలాగే, పగిలిపోయిన డ్రైనేజీ మ్యాన్‌హోల్ నుంచి కూడా మురికి నీరు లీకేజీ అవుతోంది. దీంతో రోడ్లు బురదమయంగా మారుతున్నాయి. దీంతో పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాల , ప్రభుత్వ ఆరోగ్యకేంద్రం తుకారాంగేట్ పోలీస్ స్టేషన్, మారేడుపల్లి ఎమ్మార్వో కార్యాలయాలకు రాకపోకలు సాగించేందుకు జనం అవస్థలు పడుతున్నారు. అంతేకాకుండా మ్యాన్‌హోళ్ల లీకేజీల కారణంగా నల్లాల నుంచి కలుషిత నీరు సరఫరా అయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పాడైపోయిన మ్యాన్‌హోళ్లను మరమ్మతులు చేయించాలని లేదా.. కొత్త మ్యాన్‌హోళ్లు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

బెదిరిస్తున్నారు.. న్యాయం చేయండి

- ప్రభుత్వానికి కానాజిగూడ గ్రీన్ ఫీల్డ్స్ కాలనీ వాసుల విజ్ఞప్తి


మీడియాతో మాట్లాడుతున్న బాధితులు

పంజాగుట్ట, సెప్టెంబర్ 18 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తులు తమ ప్లాట్లను ఖాళీ చేయాలని బెదిరిస్తున్నారని గ్రీన్ ఫీల్డ్స్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ఆందోళన వ్యక్తంచేశారు. 35ఏళ్ల క్రితం అల్వాల్ కానాజీగూడలో తాము ప్లాట్లను కొనుగోలు చేశామని.. అందులో కొన్ని ప్లాట్లలో ఇళ్లు కట్టుకుని నివాసం ఉంటుంటుండగా, మరి కొన్ని ప్లాట్లు వివాదంలో చిక్కుకోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూమికి రెవెన్యూ అధికారులు పట్టా పాస్ పుస్తకాలు ఎలా ఇస్తారని వారు ప్రశ్నించారు. ధరణి వచ్చిన తర్వాత ప్లాట్లను కాపాడుకోవడానికి నానాపాట్లు పడుతున్నామని, ప్రభు త్వం తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అసోసియేషన్ కన్వీనర్ జీవీవీఎస్ మూర్తి, ప్లాట్ల యజమానులు శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్, గురవారెడ్డి, నాగేశ్వరరావు, మోహన్‌రావు మాట్లాడారు. కానాజిగూడలో సర్వే నెంబర్ 373, 375, 376, 378, 379, 381, 386లలో ఉన్న 62.17 ఎకరాల భూమిని సయ్యద్ అక్బర్ నిజాముద్దీన్ హుస్సేన్ అనే వ్యక్తి 1985-1992 మధ్య 260 గజాల చొప్పున ప్లాట్లు చేసి విక్రయించగా ప్రైవేట్, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసిన ఉద్యోగులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. 800 వరకు ప్లాట్లు ఉండగా అందులో 250 ప్లాట్లలో ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటుండగా, మిగతా ప్లాట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. అయితే వాటిల్లో కొన్ని ప్లాట్లు వివాదంలో చిక్కుకున్నాయన్నారు. ఆ ప్లాట్లపై న్యాయస్థానంలో స్టేటస్ కో ఆర్డర్ ఉందని, ధరణి పేరుతో కొంతమంది ప్లాట్లను ఆక్రమించుకోవాలని చూస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

అత్యాచార యత్నం కేసులో నిందితుడికి ఏడేళ్ల జైలు

మల్కాజిగిరి, సెప్టెంబర్ 18 (ఆంధ్రజ్యోతి): తాగిన మైకంలో వావి వరుసలు మరిచి కన్న కుమార్తెపైనే అత్యాచారానికి యత్నించిన కేసులో ఓ తండ్రికి మల్కాజిగిరి ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ జడ్జి ఏడేళ్ల జైలు శిక్ష, రూ. 5 వేల జరిమానా విధించారు. మల్కాజిగిరి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. మల్కాజిగిరి ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి 2019 ఏప్రిల్ 11న తాగి ఇంటికి వెళ్లాడు. ఆ సమయంలో భార్య ఇంట్లో లేదు. తాగిన మైకంలో పదో తరగతి చదువుతున్న తన కుమార్తెపై అత్యాచారం చేయబోయాడు. బాలిక తప్పించుకొని బయటకు పరుగుతీసి తల్లి పనిచేస్తున్న ఇంటికి వెళ్లి ఆమెకు విషయం చెప్పి పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తు ప్రారంభించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. బుధవారం కేసును విచారించిన న్యాయమూర్తి నిందితుడికి ఏడేళ్ల కారాగార శిక్ష, రూ. 5 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

కారు ఢీకొని ముగ్గురికి గాయాలు

కొత్తపేట, సెప్టెంబర్ 18 (ఆంధ్రజ్యోతి): కారు రెండు బైక్‌లను ఢీకొట్టడంతో ముగ్గురు గాయపడ్డారు. ఎల్బీనగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వనస్థలిపురం శారదానగర్‌కు చెందిన యెమినేని గోపీ(32), తన తండ్రి వెంకటేశ్వర్‌రావు(60) బుధవారం బైక్‌పై సహారా టౌన్‌షిప్ మీదుగా మన్సూరాబాద్‌కు వెళ్తున్నారు. మన్సూరాబాద్ చౌరస్తాలో ఎదురుగా వేగంగా వస్తున్న కారు వారి బైక్‌ను, మరో బైక్‌పై వెళ్తున్న వనస్థలిపురం అరుణోదయనగర్‌కు చెందిన ఎస్. కృష్ణారెడ్డి(49)ని ఢీకొట్టింది. ముగ్గురి కాళ్లకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని ప్రాగ్మా ఆస్పత్రికి తరలించారు. కారు డ్రైవర్ నరేందర్(32)ను అదుపులోకి తీసుకున్నారు. గోపి భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం రేవంత్ పారదర్శక పాలన అందిస్తున్నారు

- మాజీ సమాచార కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు


సీఎం రేవంత్‌ను కలిసిన ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, వెంకటేశ్వర్లు

బంజారాహిల్స్, సెప్టెంబర్ 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పారదర్శక పాలన అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయడం అభినందనీయమని ఉమ్మడి రాష్ట్ర మాజీ ప్రధాన సమాచార కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. సచివాలయంలో బుధవారం భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీ పథకాలు అమలు చేయడం రేవంత్ పట్టుదలకు నిదర్శనమన్నారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కుంటలను ఆక్రమించి గత ప్రభుత్వంలో అక్రమ కట్టడాలు నెలకొల్పారని, వాటిని కూల్చేందుకు హైడ్రాను ఏర్పాటు చేసి పార్టీలకతీతంగా ఆక్రమణలను తొలగించడం అభినందనీయమన్నారు. టీజీపీఎస్సీలో భారీ ప్రక్షాళన చేసి ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం, ఉద్యోగ కేలండర్ ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేనంతగా ఏసీబీ అధికారులు దాడులు చేయడం, అవినీతికి పాల్పడిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవడం శుభపరిణామమన్నారు. అన్ని స్థాయిల్లో సమర్థత గల ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను నియమించి ప్రజలకు సమర్థవంతమైన పాలన అందిస్తున్నారని కొనియాడారు.



దివ్యాంగుడికి ట్రైసైకిల్ అందజేత

అడ్డగుట్ట,సెప్టెంబర్ 18 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వర్ రావు చేతుల మీదుగా అడ్డగుట్టకు చెందిన సతీష్ అనే దివ్యాంగుడికి రూ.45 వేల విలువ చేసే ట్రైసైకిల్‌ను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో వికలాంగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులిపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు శివరాత్రి రాజయ్య, బీజేపీ నాయకులు హంసరాజు, గెల్లు ఉదయ్ యాదవ్ శివలింగం, మహిళా నాయకురాళ్లు కళావతి, శ్యావలు, వేణు, రత్నాకర్, రమేష్, రవి, అనిల్ పాల్గొన్నారు.

క్రీడలతో సమైక్యతా స్ఫూర్తి: తలసాని


క్రీడాకారులతో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 18(ఆంధ్రజ్యోతి): క్రీడలు సమైక్యతకు స్ఫూర్తిగా నిలుస్తాయని మాజీ మంత్రి, సనత్‌నగర్ శాసనసభ్యుడు తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా బెంగాలీ హ్యాండ్ మేడ్ జ్యువెలరీ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జింఖానా మైదానంలో బుధవారం ఏడో ఫుట్‌బాల్ టోర్నీ నిర్వహించారు. పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరైన తలసాని క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న వారంతా క్రీడా పోటీల సందర్భంగా ఒకచోట కలుసుకోవడం సంతోషదాయకమన్నారు. ఫుట్‌బాల్ టోర్నీలో గెలుపొందిన వారికి ఆయన బహుమతి ప్రదానం చేశారు. మాజీ కార్పొరేటర్ కోశికె కిరణ్మయి, బీఆర్‌ఎస్ రాంగోపాల్‌పేట డివిజన్ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కోశికె కిశోర్, శ్రీహరి, అసోసియేషన్ అధ్యక్షుడు సుమీర్ ఆల్‌దార్, పబ్బా ప్రకాష్, కాబూల్ హుస్సేన్, అబూతాహెర్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

భారతరత్న మోక్షగుండం' సేవలు చిరస్మరణీయం

హైదరాబాద్,సెప్టెంబర్ 18 (ఆంధ్రజ్యోతి): ఆధునిక భారత దేశ అభివృద్ధికి భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని పలువురు రైల్వే ఇంజనీర్లు నివాళులర్పించారు. సికింద్రాబాద్ జోనల్ రైల్వే సివిల్ ఇంజనీరింగ్ ట్రైనింగ్ కార్యాలయం(జెడ్‌సీఈటీఈ)లో బుధవారం దక్షిణ మధ్య రైల్వే ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత రత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇంజనీర్లు ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని ఉద్బోధించారు. ఈ సందర్భంగా ఉత్తమంగా ఎంపికైన ఇంజనీర్లను ఘనంగా సన్మానించారు. దక్షిణమధ్య రైల్వే ఇంజనీర్ల సంఘం అధ్యక్షుడు ధీకొండ పద్మనాభం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెడ్‌సీఈటీఈ ప్రిన్సిపాల్ వీవీజే నాగేందర్‌రావు, సంఘం ప్రధాన కార్యదర్శి బి.ఐలయ్య, సంఘం ప్రతినిధులు జేఆర్ శ్రీనివాస్, మిట్టపల్లి శ్రీకాంత్, శ్యామ్, రవీందర్, వేణుమాధవ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

లంబాడాల ఐక్య వేదిక గ్రేటర్ ప్రధాన కార్యదర్శిగా శ్రీనునాయక్


శ్రీనునాయక్

బంజారాహిల్స్, సెప్టెంబర్ 18(ఆంధ్రజ్యోతి): లంబాడాల ఐక్య వేదిక గ్రేటర్ ప్రధాన కార్యదర్శిగా ఖైరతాబాద్ నియోజకవర్గం దుర్గాభవానీనగర్‌కు చెందిన వి.శ్రీనునాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్‌జాదవ్ ఆయనకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనునాయక్ మాట్లాడుతూ.. లంబాడాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. నగరంలో ఉన్న గిరిజనులను ఏకతాటిపైకి తీసుకొచ్చి ఐక్యతతో ముందుకెళ్తామన్నారు.

బ్యాక్ డోర్ ఉద్యోగాల పేరుతో మోసం

- రూ. 3.66 లక్షలు కొల్లగొట్టిన సైబర్ క్రిమినల్స్

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 18 (ఆంధ్రజ్యోతి): బ్యాక్ డోర్ ఐటీ ఉద్యోగాల పేరుతో నిరుద్యోగిని మోసం చేసిన సైబర్ క్రిమినల్స్ నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్ జారీ చేసి రూ. 3.66 లక్షలు కొల్లగొట్టారు. బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన 29 ఏళ్ల నిరుద్యోగికి ఓ గుర్తుతెలియని వ్యక్తి నుంచి ఫోన్ వచ్చింది. ఒక కంపెనీకి చెందిన వ్యక్తుల్లా ఇద్దరు వ్యక్తులు మాట్లాడారు. మీకు ఎంఎన్‌సీ కంపెనీలో బ్యాక్‌డోర్ ద్వారా మంచి ఉద్యోగం ఉందని చెప్పి అందుకు సంబంధించిన ఇంటర్వ్యూను ఆన్‌లైన్‌లో నిర్వహించారు. ఆ తర్వాత కొంతమొత్తంలో ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలని చెప్పారు. దాంతో బాధితుడు రెండు, మూడు విడతల్లో రూ. 47 వేలు వారు సూచించిన ఖాతాలో జమ చేశాడు. అనంతరం జాబ్ ఆఫర్ లెటర్‌ను పంపించి మిగిలిన మొత్తం బ్యాలెన్స్‌గా రూ. 3.19 లక్షలు చెల్లించాలని అప్పుడే ఉద్యోగంలో చేరాల్సి ఉంటుందని సూచించారు. దాంతో ఉద్యోగం వచ్చిందన్న సంతోషంలో బాధితుడు ఆ మిగిలిన మొత్తాన్ని వారు సూచించిన ఖాతాలో జమ చేశాడు. డబ్బులు చేతికి అందిన వెంటనే ముందుగా పంపిన జాబ్ ఆఫర్ లెటర్‌ను రద్దు చేసిన కేటుగాళ్లు దాని స్థానంలో నకిలీ అపాయింట్‌మెంట్ లేఖను పంపారు. ఇదేంటని బాధితుడు ప్రశ్నించేలోపు క్రిమినల్స్ అన్ని కాంటాక్ట్‌లను కట్ చేశారు. స్పందించడం మానేశారు. మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు టెక్నికల్ ఎవిడెన్స్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.

టపాసులు నిల్వ ఉంచిన ఇంట్లో భారీ పేలుడు

- ఇద్దరికి తీవ్ర గాయాలు
- ఇంటి పైకప్పు ధ్వంసం


చెల్లాచెదురుగా ఇంట్లో సామాన్లు

మదీన, సెప్టెంబర్ 18 (ఆంధ్రజ్యోతి): ఓ ఇంట్లో అక్రమంగా తయారు చేస్తున్న టపాసులు పేలి ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, మరో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. టపాసులు నిల్వ ఉంచిన ఇంటి పైకప్పు రేకులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ సంఘటన బహదూర్‌పురా పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం సాయంత్రం జరిగింది. ఒక్కసారిగా భారీ పేలుళ్ల శబ్దం రావడంతో చుట్టుపక్కల వారు భయాందోళనకు గురయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కిషన్‌బాగ్ కాళీబుగ్గ ఆలయం సమీపంలో మహ్మద్ వసీం(29) కుటుంబం నివసిస్తుంది. ఆరునెలల క్రితం ఈ ఇంటిని కొనుగోలు చేసి టపాసులు తయారు చేస్తున్నట్లు తెలిసింది. త్వరలో దీపావళి రానుండడంతో టపాసులు తయారు చేసి నిల్వ ఉంచారు. తయారీలో ఉపయోగించే పౌడర్, గులకరాళ్లు, సిల్వర్ పేపర్ నిల్వ ఉంచారు. బుధవారం సాయంత్రం 5 గంటల సమయంలో టపాసులు ఒక్కసారిగా పేలి భారీ శబ్దం వచ్చింది. ఈ పేలుడుకు వారుంటున్న ఇంటి పైకప్పు రేకులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. శబ్దానికి పక్కింటి కిటికీ అద్దాలు కూడా ధ్వంసమయ్యాయి. పేలుడు జరిగినప్పుడు ఇంట్లో ఉన్న మహ్మద్ వసీం తల్లి షాకీరా బేగం(55), చెల్లి సమీనాబేగం(27)కు మంటలంటుకుని తీవ్రంగా గాయపడ్డారు. మహ్మద్ వసీంతోపాటు తండ్రి హఫీజ్, సమీనాబేగం పిల్లలిద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారమందుకున్న బహదూర్‌పురా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. తీవ్రంగా గాయపడ్డ తల్లీకూతుళ్లు షాకీరాబేగం, సమీనాబేగం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. జనావాసాల మధ్య అనుమతి లేకుండా టపాసులు తయారు చేస్తుండడంపై స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.